క్లుప్తంగా

ప్లాంటేషన్ పనులు పరిశీలన



పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న కమిషనర్

రాయికల్: పట్టణంలోని జగిత్యాల రోడ్‌లో రహదారికి ఇరువైపులా నాటిన ప్లాంటేషన్ పనులను మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్ బుధవారం పరిశీలించారు. చనిపోయిన మొక్కల స్థానంలో నూతన మొక్కలు నాటడం, ట్రీగార్డులు ఏర్పాటు చేసే పనులను పరిశీలించారు. ఆయన వెంట హరితహారం సహాయకులు రాజ్‌కుమార్, రజాక్, నరేశ్, సల్మాన్, విజయ్ పాల్గొన్నారు.

మంత్రికి మద్దతుగా తీర్మానం



తీర్మానం చేస్తున్న నేతకాని నాయకులు

గొల్లపల్లి: మండలంలోని చందోలిలో నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం రవీందర్ ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలిశెట్టి రవీందర్, ఎంపీటీసీ చింతం అశోక్, ఉపసర్పంచ్ కట్కూరి రమేశ్, సంఘం అధ్యక్షుడు బిడ్డల లక్ష్మీరాజంకట్ట శ్రీనివాస్, ధర్మపురి మండల ఇన్‌చార్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవన పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీడీవో, సర్పంచ్

కథలాపూర్: మండలంలోని బొమ్మెనలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు బుధవారం మండలాధికారులు, ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. కొత్త గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. త్వరగా నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్‌కు అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జనార్దన్, ఎంపీవో గంగాధర్, ఏఈ ఆదిత్య, సర్పంచ్ పిడుగు లావణ్య, ఉపసర్పంచ్ చిందం సుధాకర్, కార్యదర్శి మహేశ్, పిడుగు తిరుపతిరెడ్డి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో ఫార్మసిస్ట్‌ల పాత్ర కీలకం



ఉదయ్‌ప్రసాద్‌ను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

ఇబ్రహీంపట్నం: వైద్య, ఆరోగ్య రంగంలో ఫార్మసిస్ట్‌ల పాత్ర ఎంతో కీలకమైందని రాష్ట్ర ఫార్మసిస్ట్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలివేరి ఉదయ్‌ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న ఉదయ్‌ప్రసాద్ ఇటీవల జరిగిన సంఘం ఎన్నికల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం వైద్య సిబ్బంది ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఉదయ్‌కుమార్, సీహెచ్‌వో విజయ్‌భాస్కర్, పీహెచ్‌ఎన్ హేమ, స్టాఫ్‌నర్సు రాజేందర్, ల్యాబ్ టెక్నిషియన్ నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

‘వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు భంగపాటు తప్పదు’

మెట్‌పల్లి: వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు భంగపాటు తప్పదని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి పుప్పాల లింబాద్రి అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఎన్నో హామీలను బీఆర్‌ఎస్ నెరవేర్చడంలో విఫలమైందన్నారు. బీఆర్‌ఎస్ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి పరాజయం తప్పదన్నారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల లక్ష్మణ్, నిశాంత్ కార్తీకేయ, జాగర్ల రోజా, గోరమంతుల ప్రభాకర్, భీమన్న, శ్రీధర్, కిషోర్ తదితరులున్నారు.

నిర్మించినా.. నిరుపయోగమే

- వినియోగించని కంపోస్టు షెడ్లు
- ఎరువుతో జీపీ ఆదాయం పెంపునకు ప్రభుత్వం ప్రణాళిక
- పంచాయతీల నిర్లక్ష్యంతో నీరుగారుతున్న లక్ష్యం



కోరుట్ల మండలం సంగెంలో నిర్మించిన కంపోస్టు షెడ్డు

కోరుట్ల రూరల్: గ్రామాల్లో చెత్తను సేకరించి కంపోస్టు షెడ్లలో వేసి కంపోస్టు ఎరువులను తయారు చేసి పంచాయతీ ఆదాయం పెంచాలన్నా ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు రూ. 2.5 లక్షల చొప్పున కేటాయించి మూడేళ్ల క్రితం కంపోస్టు షెడ్లు నిర్మించారు. కానీ ఒకటి, రెండు గ్రామ పంచాయతీలు తప్పా.. కంపోస్టు షెడ్లను వినియోగించటం లేదు. సేకరించిన చెత్తను మొత్తం డంపింగ్ యార్డుకు తరలించి కాల్చి వేస్తున్నారు. దీంతో లక్షలు వెచ్చించి నిర్మించిన కంపోస్టు షెడ్లు నిరుపయోగంగా మారాయి.

ఆదాయం సమకూర్చుకోవాలి..

చెత్త సేకరణలో వచ్చిన ప్లాస్టిక్ వస్తువులు, అట్ట డబ్బాలు, ఖాళీ సీసాల విక్రయంతో ఆదాయం వస్తుంది. అందులో నుంచి పారిశుధ్య సిబ్బందికి 50 శాతం మిగతా 50 శాతం గ్రామ పంచాయతీ ఖాతాకు జమ చేయాలి. వ్యర్థ పదార్థాలతో కంపోస్టు ఎరువును తయారు చేసి రైతుల వ్యవసాయ పంటలకు విక్రయించి తద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రామ పంచాయతీల ఖాతాల్లో వేసి గ్రామ అవసరాలకు వినియోగించుకోవాలి. కానీ కంపోస్టు షెడ్లలో ఇవన్నీ ఏవీ జరుగటం లేదు.

హరితహారం మొక్కలకు కంపోస్టు ఎరువు

కంపోస్టు షెడ్లలో తయారైన ఎరువులను నర్సరీల్లో పెంచే మొక్కలకు, హరితహారంలో నాటిన మొక్కలకు వాడి, తర్వాత మిగిలిన కంపోస్టు ఎరువును రైతులకు విక్రయించి పంచాయతీలకు ఆదాయం సమకూర్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావించింది.

చెత్త సేకరణకు ట్రాక్టర్ల కొనుగోలు

గ్రామాల్లో చెత్తను సేకరించేందుకు ప్రభుత్వం పంచాయతీలకు ట్రాక్టర్లను సమకూర్చింది. ట్రాక్టర్ల ద్వారా కార్మికులు చెత్త సేకరిస్తున్నారు. సేకరించిన చెత్తను కాల్చి వేయకుండా అందులో ప్లాస్టిక్, ఖాళీ సీసాలు, అట్ట డబ్బాల విక్రయాలతో కొంత మేర ఆదాయం వస్తుందనేది ప్రభుత్వ అంచనా కాగా, దీనిపై పంచాయతీ అధికారులు దృష్టి సారించటం లేదు. మండల అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడంతో ఈ పథకం ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవటం లేదు. మండలంలోని 15 గ్రామాల్లో ఒకటి, రెండు గ్రామ పంచాయతీలు తప్పా ఎక్కడా కూడా కంపోస్టు షెడ్లను వినియోగిస్తున్న దాఖలాలు లేవు. ట్రాక్టర్ల ద్వారా సేకరించిన చెత్తను నేరుగా డంపింగ్ యార్డులకు తరలించి కాల్చి వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కంపోస్టు షెడ్ల వినియోగానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కంపోస్టు ఎరువుతో పంటలకు బలం



రసాయన ఎరువుల కంటే కంపోస్టు ఎరువులు పంటలకు మంచి బలాన్ని ఇస్తాయి. గ్రామ పంచాయతీ వాళ్లు ఎరువు తయారు చేసి విక్రయిస్తే ఎంతో మంది రైతులు కొనుగోలు చేస్తారు. గ్రామ పంచాయితీకి కూడా ఆదాయం వస్తుంది. – వల్లకొండ నవీన్, రైతు సంగెం

చెత్త కాల్చుతున్నారు



గ్రామ పంచాయతీ సేకరించిన చెత్తను ఊరు బయట ఎక్కడ పడితే అక్కడ రోడ్ల పక్కన పారవేస్తున్నారు. అన్ని రకాల చెత్తను డంపింగ్ యార్డులో వేసి కాల్చుతున్నారు. చెత్త నుంచి ఎరువు తయారు చేస్తే రైతులు కొనుగోలు చేస్తారు. రసాయన ఎరువులకంటే కంపోస్టు ఎరువు చాలా మంచిది. – ఎలేటి పుల్లారెడ్డి, రైతు,అయిలాపూర్

చర్యలు తీసుకుంటాం



కంపోస్టు షెడ్లను వినియోగంలోకి తీసు వచ్చి కంపోస్టు ఎరువు తయారీకి చర్యలు తీసుకుంటాం. అదేవిదంగా చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయటం సరికాదు. సేకరించిన చెత్తనుంచి ప్లాస్టిక్‌ను, ఇతర వస్తువులను వేరు చేసి వ్యర్థాల ద్వారా ఎరువు తయారు చేసేందుకు చర్యలు చేపడతాం. నిర్లక్ష్యం వహించే పంచాయతీలపై చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో

సమస్యలు పరిష్కారమైతేనే సమ్మె విరమణ





ధర్మపురి,మల్యాలలో అంగన్‌వాడీలకు మద్దతు ప్రకటిస్తున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

ధర్మపురి : అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకూ సమ్మె విరమించేది లేదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. బుధవారం ధర్మపురిలో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వివిద గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులున్నారు.

న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

మల్యాల: అంగన్‌వాడీలు తమ న్యాయమైన హక్కులు సాధించే వరకు ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అంగన్‌వాడీ టీచర్లకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ల దీక్షకు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా అంగన్‌వాడీ టీచర్లు బతుకమ్మ ఆటతో నిరసన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

సారంగాపూర్: తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మె ఆగదని అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. బుధవారం సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ధర్మపురి ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో రెండు మండలాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో అంగన్‌వాడీ టీచర్ల ఫిర్యాదు



స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

గొల్లపల్లి: తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ టీచర్లు సమ్మెలో పాల్గొంటుండగా, గుర్తుతెలియని వ్యక్తులు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గొల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో అంగన్‌వాడీ టీచర్లు బుధవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని 13 గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తాండ్ర రమాదేవి, హరిప్రియ, కనకలక్ష్మి, గంగభవాని, సరోజ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు నాయకుల మద్దతు



మద్దతు తెలుపుతున్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల: తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాదర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంఘీభావం

కొండగట్టు: అంగన్‌వాడీ కార్యకర్తలను క్రమబద్ధీకరించాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గోల్కొండ రాజు, బోగ రాకేశ్, పీసరి నాగరాజు బైరీ సంజీవ్ పాల్గొన్నారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మల్లాపూర్: ప్రజా సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్‌కే దక్కిందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని కుస్తాపూర్‌లో మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేసి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సీఎం కేసీఆర్ ప్రజలకు చేరువ చేసి అందించారన్నారు. తెలంగాణను అన్నిరంగాలలో అద్భుతమైన పురోగతి సాధించిన రాష్ట్రంగా సీఎం కేసీఆర్ నిలిపారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మూడోసారి అధికారంలో తీసుకురాబోతున్నారన్నారు. బీఆర్‌ఎస్‌పైన, ప్రభుత్వంపైన విపక్షాలు పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తున్నా.. ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కోరుట్ల ఎమ్మెల్యేగా సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఎంపీపీ కాటిపెల్లి సరోజన, రైతుబంధు కమిటీ జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, సర్పంచ్ సరికెల లక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



రాజారంలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ధర్మపురి: గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు కొప్పుల ఈశ్వర్, కేటీఆర్‌ల చిత్రపటాలకు బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మండలంలోని వివిద గ్రామాల్లో సీసీరోడ్లు, బీటీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, గిడ్డంగుల కోసం 5.87 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిద గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఓటుతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో దూలం మధు

మల్లాపూర్: ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఆర్డీవో దూలం మధు అన్నారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యలయంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముద్రించిన ‘ఓటర్ల జాబితా–ప్రత్యేక సంక్షిప్త పునక్షణ’ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల్లో బాధ్యత గల ప్రతి పౌరుడు ప్రలోభాలకు లోను కాకుండ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటరు నమోదు, సవరణలపై ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రాలు ముద్రించి అవగాహన కల్పిస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్‌ను అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీర్‌సింగ్, ఆర్ఐలు రాజేశ్ సురేశ్, లయన్స్‌క్లబ్ బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

‘బీజేపీని విమర్శించే స్థాయి బీఆర్‌ఎస్ నాయకులకు లేదు’



మాట్లాడుతున్న బీజేపీ అధికార ప్రతినిధి సత్యం

ధర్మపురి: బీజేపీని విమర్శించే స్థాయి బీఆర్‌ఎస్‌కు లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం, జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల మల్లేశం అన్నారు. పట్టణంలో బుధవారం మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకున్న బీఆర్‌ఎస్‌కు మాట్లాడే అర్హత లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమ ద్రోహులకు మంత్రి పదవులిచ్చి ఉద్యమకారులకు అన్యాయం చేసిన సీఎం కే దక్కిందన్నారు. కిషన్‌రెడ్డిపై మంత్రి కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ అంటే కుటుంబ పాలన అని బీజేపీ అంటే ప్రజల పార్టీ అని తెలిపాడు. కార్యక్రమంలో నాయకులు లవన్‌కుమార్, పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, భాస్కర్ తదితరులున్నారు.

సమాచారం..

నేడు గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ

కోరుట్ల: పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో నేడు ఉదయం 10.30 గంటలకు గృహలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రొసీడింగ్స్ అందజేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తెలిపారు. అధికారులు పాల్గొనాలని పేర్కొన్నారు.

19న మండల సర్వసభ్య సమావేశం

జగిత్యాలరూరల్: జగిత్యాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఇన్‌చార్జి ఎంపీపీ ములాసపు లక్ష్మి అధ్యక్షతన ఈనెల 19న ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శైలజరాణి తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

20న మల్లాపూర్ మండలంలో..

మల్లాపూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 20న మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ అధ్యక్షురాలు కాటిపెల్లి సరోజన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జగదీశ్ బుధవారం తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరు కానున్నారని, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొనాలని పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ధర్మపురి: మండలంలోని నేరెల్ల గ్రామానికి చెందిన కొక్కుల రాజేశం (47) అనే వ్యక్తి మంగళవారం గుండెపోటుతో మృతి చెందగా, గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు అంత్యక్రియలకు రూ.10,500 ఆర్థిక సాయం అందజేశారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, తల్లి ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబుకుమార్, రెడ్డవేని సత్యం, శేర్ల రాజేశం, చక్రాల శ్రీనివాస్, గుంపుల రమేశ్ తదితరులున్నారు.

సీఎమ్మార్‌ఎఫ్ చెక్కు అందజేత

కథలాపూర్: మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన గోపు రాధకు మంజూరైన రూ. 19 వేల సీఎమ్మార్‌ఎఫ్ చెక్కు బుధవారం అందించారు. రాధ కుమారుడు సాత్విక్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎమ్మార్‌ఎఫ్ మంజూరైందని బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. జెడ్పీటీసీ భూమయ్య, ఎంపీటీసీ బాలు, రవీందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

మద్దులపల్లిలో పశువైద్య శిబిరం

పెగడపల్లి: మండలంలోని మద్దులపల్లిలో బుధవారం పెగడపల్లి ఏఎంసీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారి శ్రీకాంత్ పశువులకు చూడి పరీక్షలు చేసి గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ లోక నిర్మల, ఆర్‌బీఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, విండో చైర్మన్ వేణుగోపాల్, వెటర్నరీ సిబ్బంది, బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అటవీశాఖ అధికారికి సన్మానం

జగిత్యాలరూరల్: జగిత్యాల జిల్లా సారంగాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న బుర్ర మహేశ్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది ఖానాపూర్ పరిధిలోని సత్తెపల్లి డెప్యూటీ రేంజ్ అధికారిగా బాధ్యతలు చేపట్టగా బుధవారం అతడిని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

తెరపైకి ఒడ్డెలింగాపూర్, అల్లీపూర్ మండలాలు

రాయికల్: బీఆర్‌ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే అల్లీపూర్, ఒడ్డెలింగాపూర్‌ను మండలాలుగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ కవిత బుధవారం జగిత్యాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ప్రకటించారు. అల్లీపూర్ మండలాన్ని ఏర్పాటు చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని, ఒడ్డెలింగాపూర్ మండలం ఏర్పాటుకు అన్ని గ్రామాలు తీర్మానం చేస్తే మండలంగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ కవిత హామీ ఇచ్చారు.

అయిలాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

కోరుట్ల రూరల్: మండలంలోని అయిలాపూర్‌లో ఐఎఫ్ఏ యూత్ సౌజన్యంతో కరీంనగర్ రెనీ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 400 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పిడుగు రాధా సందయ్య, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ బత్తిని అనుదీప్, ఐఎఫ్ఏ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

‘ఆరోపణలన్నీ అవాస్తవాలే’

మేడిపెల్లి: పొదుపు సంఘం డబ్బులు తాను సొంతానికి వాడుకున్నాననే విషయంలో వాస్తవం లేదని వీవోఏ గోద శ్యామల అన్నారు. బుధవారం కలవ్కోటలో మాట్లాడారు. ఉపసర్పంచ్ భన్నా రాజేందర్ తన భార్యకు వీవోఏ ఇప్పించుకోవాలనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. సంఘంలోని మహిళలకు రుణాలు ఇప్పించామని, వారు తిరిగి కట్టాకా ఆ డబ్బులను బ్యాంకులో జమ చేస్తామని ఇది నిరంతర ప్రక్రియ అని, సంఘంలో కొందరు పొదుపు డబ్బులు తీసుకొని చెల్లించడం లేదని, దీంతో ఆ డబ్బులను తాను వాడుకున్నానని తనపై నిందలు వేస్తున్నారని కన్నీరు పెట్టుకున్నారు. త్వరలో నిర్వహించే ఆడిట్‌తో నిజనిజాలు తెలుస్తాయన్నారు. కొందరు స్వార్థ రాజకీయాలతో తనపై నిందలు వేస్తున్నారని శ్యామల పేర్కొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.15 వేల విలువ చేసే క్రీడాదుస్తులను అందజేశారు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి అరుణ్‌రావు వీటిని అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీదీప్, పీఈటీ అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు అరుణ్‌రావును అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రాలు తెరిపిస్తున్న అధికారులు

పెగడపల్లి: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్లు రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో పోషకాహారం పంపిణీ నిలిచి పోకుండా ఉండేందుకు అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా మండల పరిషత్, రెవెన్యూ, పోలీసుల సాయంతో మండలంలో రెండు రోజులుగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరీ, సుభద్ర అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి ఐకేపీ వీవోఏలకు బాధ్యతలు అప్పగించి కేంద్రాలు నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం



జగిత్యాలరూరల్: క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని ఎంఈవో గాయత్రి అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు విద్యతో పాటు, క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో మండలస్థాయి క్రీడలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బీర్‌పూర్‌లో క్రీడలను ఎంపీపీ మసర్తి రమేశ్, జెడ్పీటీసీ పాత పద్మ ప్రారంభించారు. బాలికల విభాగంలో అండర్ –14,17 బాలికలకు వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో వాసం భీమయ్య,హెచ్ఎం మచ్చ శంకర్, మండల క్రీడల కన్వీనర్ పీడీ రాధిక, హెచ్ఎంలు, పీఈటీలు పాల్గొన్నారు.

కథలాపూర్: స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడలు కథలాపూర్ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో బుధవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చాటినవారిని జిల్లాస్థాయి పోటీలకు పంపిస్తామని పీఈటీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆనందరావు, ఎస్‌జీఎఫ్ కన్వీనర్ రవీందర్, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైభవంగా కుంకుమ పూజలు



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

జగిత్యాలటౌన్: పోచమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం మహిళలు కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల రాజేందర్, రాజగోపాలచారి, రాఘవచారి, హరి వడ్లూరి, తుమ్మనపెల్లి సుగుణాకర్, సంగని విద్యాసాగర్, ఆలయ పూజారి అంగడిమఠం చరణ్ తదితరులు పాల్గొన్నారు.